## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ :01.06.2018.**

# "నవ నిర్మాణ దీక్ష" సందర్భంగా నగరంలో ప్రత్యామ్నాయ మార్గాలు

ది.02.06.2018న ఉదయం 9 గంటలకు 'నవనిర్మాణ దీక్ష' కార్యక్రమం విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద జరుగును. కార్యక్రమానికి గౌ॥లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హాజరవుతారు. ఈ కార్యక్రమం సందర్భంగా నగరంలో రాకపోకలు సాగించే వాహనచోదకులు ఇబ్బంది పడకుండా ఈ క్రింద తెలియజేసిన ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకుని వారి వారి గమ్యస్థానాలు చేరుకోవాలని కోరుతున్నాము.

➡ **గుంటూరు వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు :-**

**(ఏ)** ఫారెస్ట్ చెక్‌పోస్టు వద్ద నుండి వారధి-ఫైర్‌స్టేషన్ అండర్ పాస్ మీదుగా రాఘవయ్య పార్క్ వద్ద ఎం.జి.రోడ్డులోకి ప్రవేశించి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

**(బి)** అమెరికన్ హాస్పటల్ వంతెనపై నుండి డిసిపి బంగ్లా జంక్షన్ వద్ద ఎం.జి.రోడ్డులోకి ప్రవేశించి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

**(సి)** నేతాజీ బ్రిడ్జి నుండి వెటర్నరీ జంక్షన్ వద్ద ఎంజి రోడ్డులోకి ప్రవేశించి వాటర్ ట్యాంక్ రోడ్డులో గానీ, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం రోడ్డు మీదుగా వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

➡ **మచిలీపట్నం వైపు నుండి నగరంలోనికి వచ్చే వాహనాలు :-**

**(ఏ)** తాడిగడప 100 అడుగుల రోడ్డు నుండి, ఎనికేపాడు 100 అడుగుల రోడ్డు వద్ద జాతీయ రహదారి క్రాస్‌చేసి అక్కడి నుండి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

**(బి)** కామయ్యతోపు జంక్షన్ నుండి పంటకాలువ రోడ్డు మీదుగా సనత్‌నగర్ జంక్షన్ మీదుగా ఆటోనగర్ వెళ్ళి అక్కడి నుండి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

**(సి)** ఆటోనగర్ గేటు నుండి సాక్షి దినపత్రిక కార్యాలయం మీదుగా మహానాడు రోడ్డుకు చేరుకుని అక్కడి నుండి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

**(డి)** పటమట హైస్కూల్ రోడ్డు నుండి జెసి భవన్, గురునానక్ కాలనీ రోడ్డు మీదుగా రమేష్ హాస్పటల్ రోడ్డుకు చేరుకుని అక్కడి నుండి వారి గమ్యస్థానాలకు చేరుకొనవలెను.

➡ బెంజ్‌సర్కిల్ వైపు ట్రాఫిక్ మళ్లింపులు ఉన్నందున నగరంలోకి ప్రవేశించే వారు రమేష్ హాస్పటల్, మహానాడు రోడ్డు, రామవరప్పాడు రింగ్ మీదుగా నగరంలోకి ప్రవేశించి వారి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలి.

➡ ఒన్‌టౌన్ మరియు గొల్లపూడి వైపు నుండి వచ్చే వాహనాలు ఎంజి రోడ్డులోకి ప్రవేశించకుండా 5వ నంబరు రోడ్డు, బి.ఆర్.టి.ఎస్. రోడ్డు మరియు ఏలూరు రోడ్డులను ఉపయోగించుకుని వారి గమ్యస్థానాలకు చేరుకోవాలి.

కార్యక్రమానికి హజరయ్యే వాహనదారులు ఎంజి రోడ్డులోకి వీలైనంత మేరకు తక్కువగా వినియోగించుకుని ప్రత్యామ్నాయ మార్గాలైన ఏలూరురోడ్డు, సాంబమూర్తి రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్డు, జిఎస్ రాజు రోడ్డు, సికె రెడ్డి రోడ్డు లను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

--xx--